నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శనివారం, 2 డిసెంబర్, 2023
SATURDAY, DECEMBER 2, 2023
RANGAREDDY
పేజీలు : 8
PAGES



# ఎవరి లెక్కలు వారివే!



ఏ నలుగురు కలిసినా ఎన్నికల ఫలితాలపైనే చర్చ..

గెలుపు ఓటములపై అభ్యర్థుల తర్జన భర్జన

పోలైన ఓట్ల ఆధారంగా అంచనాలు వేస్తున్న ప్రధాన పార్టీలు

కొన్ని చోట్ల ద్విముఖ పోటీ.. అక్కడక్కడా త్రిముఖ పోటీ

గెలుపుపై ఎవరి ధీమా వారిదే

రేపే ఉత్కంఠకు తెర

8

**ఎన్నికల ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది.** ఎవరిని పలుకరించినా.. ఏ నలుగురు గుమికూడినా ఎగ్జిట్ పోల్స్, రానున్న ఫలితాలపైనే చర్చ జరుగుతున్నది. మరోవైపు అభ్యర్థులు తమ గెలుపోటములపై లెక్కలు వేసుకుంటున్నారు. తమ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల ఆధారంగా ఎవరికీ వారే అంచనాలు వేసుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న పార్టీల బలాబలాలను బేరీజు వేసుకుని తమదే గెలుపు అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ ఎవరికీ స్పష్టమైన ఆధిక్యతను ఇవ్వకపోవడంతో ఫలితాలపై ప్రజల్లో మరింత ఆసక్తి నెలకొన్నది. జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో ద్విముఖ పోటీ ఉండగా.. మరి కొన్నింటిలో త్రిముఖ పోటీ నెలకొన్నది. ఈ నేపథ్యంలో గత ఎన్నికల్లో పార్టీల వారీగా వచ్చిన ఓట్లను పరిగణనలోకి తీసుకుని లెక్కలు వేసుకుంటున్నారు. కాగా, ఈ ఉత్కంఠకు రేపు తెరపడనున్నది.

- రంగారెడ్డి, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ)



# ఓటెత్తిన మహిళలు

**వికారాబాద్ జిల్లాలో ఓటేసిన 3,69,420 మంది మహిళలు**

**గత ఎన్నికలతో పోలిస్తే 48,656 మంది అధికం..**





7

**అసెంబ్లీ ఎన్నికల్లో** వికారాబాద్ జిల్లా మహిళా ఓటర్లు చైతన్యం చాటారు. గతంలో ఓటేసేందుకు అంతగా ఆసక్తిచూపని మహిళలు ప్రస్తుతం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటేశారు. కొన్ని గ్రామాల్లో వందకు వందశాతం మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల యంత్రాంగం ఊరూరా చేసిన అవగాహన కార్యక్రమాలు కూడా సత్ఫలితాన్నిచ్చాయనే చెప్పవచ్చు. అంతేకాకుండా జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చే పరిస్థితి ఉన్నది. 2018 ఎన్నికలతో పోలిస్తే ఈ దఫా ఎన్నికల్లో 48,656 మంది మహిళా ఓట్లు అధికంగా పోలైనట్లు జిల్లా ఎన్నికల అధికారులు వెల్లడించారు. గత ఎన్నికల్లో నాలుగు నియోజకవర్గాల్లో పోలైన మహిళల ఓట్లు 3,20,764, కాగా ఈసారి 3,69,420 మహిళా ఓట్లు పోలయ్యాయి.

-వికారాబాద్, డిసెంబర్ 1, (నమస్తే తెలంగాణ)

# తీర్పు భద్రంగా..

అభ్యర్థుల భవిష్యత్తు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. పోలింగ్ ముగియగానే ఎన్నికల ఏజెంట్లు, అధికారుల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీలు చేశారు. వాటిని కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు రాత్రికి రాత్రే తరలించి స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. ప్రతి స్ట్రాంగ్ రూం వద్ద సాయుధ పోలీసు బలగాలతో భద్రతా చర్యలు చేపట్టారు.




ఇబ్రహీంపట్నంలోని స్ట్రాంగ్ రూం వద్ద పోలీసుల బందోబస్తు

# తగ్గిన పోలింగ్ శాతం

గడప దాటని పట్టణ ఓటర్లు

2018లో 62 శాతం..

2023లో 59.96 శాతం

8

2 శాతానికి పైగా తగ్గుదల

తగ్గిన ఓటింగ్ ఎవరికి చేటు

అన్నదానిపై సర్వత్రా చర్చ

